# ప్రజా సేవే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం**

**- సుల్తానాబాద్ పట్టణాన్ని అద్దంలా చేస్తా!**

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా ఏప్రిల్-07 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో మంగళవారం ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక తొంభై తొమ్మిది రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పదవ వార్డు సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు అనంతరం గర్రెపల్లి పిహెచ్ సి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హెచ్ పి వి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని, లయన్స్ క్లబ్ సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని ఎమ్మెల్యే విజయరమణా రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ,రైతు బీమా మాదిరిగా తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి బీమా సదుపాయాన్ని కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇట్టి పథకాన్ని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి దినోత్సవం అయినటువంటి జూన్ రెండున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని చెప్పారు. రానున్న రోజుల్లో విద్యార్థులకు ప్రభుత్వ బడులలో చదివి విద్యార్థులకు అల్పాహారం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం సమకూర్చేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోందని చెప్పారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు అంటే ఎన్నో సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అభివృద్ధి విషయంలో సుల్తానాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దనున్నట్లు రానున్న శాసనసభ ఎన్నికల నాటికి ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి తీరుతానని, ప్రజల ఆశీస్సులతో తాను ఆ ధీమా తో పనిచేస్తున్నట్టు చెప్పారు. సుల్తానాబాద్ పట్టణాన్ని అద్దంలాగా తయారు చేస్తానని, ఇప్పటికే సుద్దాల పట్టణంలో కోట్లాది రూపాయలతో రోడ్ల విస్తరణ, ఆధునికరణ చేసి అందంగా తీర్చిదిద్దినట్టు చెప్పారు. అంబేద్కర్ విగ్రహం నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు ఆధునికరించిన బీటీ రోడ్డు, డివైడర్, సెంట్రల్ లైటింగ్ ను త్వరలోనే ప్రారంభిస్తానని చెప్పారు. మరి కొద్ది రోజుల్లో అర్హులైన వారి అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్టు చెప్పారు. సుల్తానాబాద్ పట్టణంలో చాలామంది ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన లబ్ధిదారులు పనులు ప్రారంభించలేదని, ఈ దిశగా అధికారులు అవసరమైన ప్రయత్నాలు చేయటం లేదని ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక మున్సిపల్ కమిషనర్ వెంటనే రివ్యూ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కౌన్సిలర్ చింతల రాజు, గరిగే శోభారాణి, మున్సిపల్ కమిషనర్, తిప్పరాజు రమేష్ తహసిల్దార్, బషీరుద్దీన్ ఎంపీడీవో దివ్య దర్శన్ రావు,లయన్స్ క్లబ్ అధ్యక్షులు, నరసయ్య పల్లి సర్పంచ్ జూపల్లి తిరుమల్ రావు,లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి సుధీర్ రావు,అమిరి శెట్టి రాజలింగం, పన్నాల రాములు, చిలుక సతీష్, దన్నాయక్ దామోదర్ రావు, అల్లిపూర్ సర్పంచ్, కోదాటి సాయికిరణ్, ఏరుకొండ స్రవంతి,రమేష్ నారాయణ రావు పల్లి సర్పంచ్ రాజిరెడ్డి, సి ఓ స్వరూప,హౌసింగ్ డిఈఈ, ఏఈ, గర్రెపల్లి పిహెచ్ సీ డాక్టర్లు, సిబ్బంది, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవంలో ప్రజల పాలన ప్రగతి ప్రణాళిక సమావేశం

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 07: నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ అప్పాల గణేష్ చక్రవర్తి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం ప్రజలలో అవగాహన కల్పించడానికి, చైతన్యం కల్పించడానికి, ఒక థీమ్ తో ముందుకు రావడం జరుగుతుందని ,అదే విధంగా ఈ సంవత్సరం ఆరోగ్యం కోసం కలిసికట్టుగా – విజ్ఞాన శాస్త్రానికి అండగా నిలబడండి" అనే థీమ్ తో ముందుకు రావడం జరిగిందని తెలిపారు. నేడు సమాజంలో ఒత్తిడి పెరిగిందని దాని మూలంగా అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని తెలియజేశారు. ప్రతి ఒక్కరు కూడా ఆరోగ్యకరమైన అలవాట్లు పాటిస్తూ, పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచడం వల్ల వ్యాధులను అరికట్ట వచ్చని తెలియజేశారు. అనంతరం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజేందర్ మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యం వల్ల అనేక రకాలైన వ్యాధులు వ్యాపిస్తున్నాయని ,ముఖ్యంగా నీటి వల్ల కలరా, డయేరియా ,టైఫాయిడ్, కాలేయనికి సంబంధించిన వ్యాపిస్తున్నాయని అదేవిధంగా వాతావరణాన్ని కలుషితం చేయడం వల్ల శ్వాసకోశ వ్యాధులు అస్తమా బ్రాంకై టిస్, ఊపిరితిత్తుల క్యాన్సర్ మొదలైన వ్యాధుల బారిన పడుతున్నారని తెలియజేశారు. అందుకని ప్రతి ఒక్కరు కూడా పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శకుంతల, డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పవన్ కుమార్ ,డిప్యూటీ జిల్లా విస్తరణ మరియు మీడియా అధికారి బారె రవీందర్ , డిపిఓ రామచందర్, వైస్ ప్రిన్సిపల్ మంజుల విద్యార్థులు పాల్గొన్నారు.



## యువకుడి మృతి కుటుంబ సభ్యులు ధర్నా ద్రోహులకు శిక్ష డిమాండ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 07: నిర్మల్ జిల్లా మామడ మండలం దిమ్మదుర్తి క్రషర్ బైపాస్ ఓవర్ బ్రిడ్జి వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన యువకుడు దుండగుల సాయిరాం కుటుంబ సభ్యులు దిమ్మదుర్తి ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ద్రోహులను వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలని ఆరోపించారు. విషయం తెలుసుకున్న సో న్ సీఐ గోవర్ధన్ రెడ్డి మామడ ఎస్సై హనుమాన్లు ఘటన స్థలానికి చేరుకొని ఇందుకలను పట్టుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

## ప్రతిమ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

### ఆరోగ్యమే మహాభాగ్యం: జడ్జి దుర్గం గణేష్



సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా ఏప్రిల్-07 వాయిస్ టుడే : ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని సుల్తానాబాద్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు బార్ అసోసియేషన్ కార్యాలయంలో ప్రతిమ ఫౌండేషన్ చే ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం ను జడ్జి గణేష్ ప్రారంభించారు. ప్రతిమ హాస్పిటల్ వైద్యులు న్యాయవాదులకు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బందికి, కక్షిదారులు తో పాటు సుమారు నూట యాభై మందికి బి.పి, షుగర్, ఇసీజీ, కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆహారం విషయంలో శ్రద్ధ వహించాలని, ఆకు కూరలు, మిటమిన్లు లభించే ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. రైస్ మిల్లుల ద్వారా వచ్చే కాలుష్యంతో రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వయసు మీరిన వారికి మితాహారం శ్రేయస్కరం అని అన్నారు. వ్యాయామం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వొడ్నాల రవీందర్ , ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ, ఏపీపీ శ్యామ్ ప్రసాద్ రావు, ఏజీపీ దూడం ఆంజనేయులు, ప్రతిమ సీఈవో సి. రాంచందర్ రావు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సి యన్ ప్రసాద్, హెల్త్ క్యాంప్ ఇంచార్జ్ కౌశిక్ , ప్రతిమ ఫౌండేషన్ మేనేజర్ గీతా రెడ్డి, న్యాయవాదులు ఆవుల లక్ష్మి రాజం, పడాల శ్రీరాములు బోయిని భూమయ్య పడాల అంజయ్య, జోగుల రమేష్, సామల రాజేంద్రప్రసాద్ , ఆవుల శివకృష్ణ , వడ్లకొండ రవికిరణ్, మల్యాల కరుణాకర్, ఆర్. నర్సయ్య, వేముల స్నేహ, మాడూరి పృథ్వీ, లెక్కల గంగాధర్ లతో పాటు ప్రతిమ హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రిడేషన్ అప్లై నిరంతరం ప్రక్రియ: డి పి ర్ ఓ



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 07: నిర్మల్ జిల్లా జర్నలిస్టుల అక్రిడేషన్ దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని సమాచార పౌర సంబంధాల శాఖ ఆదిలాబాద్ నిర్మల్ జిల్లాల అధికారిజూ డి పి ఆర్ ఓ విష్ణువర్ధన్ తెలిపారు . అర్హులైన జర్నలిస్టు ఆన్ లైన్ లో తమ తల అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ నెలలోనే అక్రిడేషన్ జారీ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. జర్నలిస్టులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మొద్దని సూచించారు.

## మక్తల్ ప్రభుత్వాసుపత్రిని పరిశీలించిన వార్డు కౌన్సిలర్ అల్లూరి పావని



మక్తల్ ఏప్రిల్ 07వాయిస్ టుడే ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన పట్టణ ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా... మంగళవారం రోజు స్థానిక వార్డు కౌన్సిలర్ అల్లూరి పావని మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, స్వచ్ఛతకు మారుపేరుగా ఉండాలని సూచించారు. ఆస్పత్రి పరిధిలోని వంటశాలను పరిశీలించి రోగులకు నాణ్యమైన ఆహారం అందించాలని అందుకు తగిన ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. ఆస్పత్రిలో రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని, ఎప్పటికప్పుడు సిబ్బంది అందుబాటులో ఉండి వారిని పర్యవేక్షిస్తూ నాణ్యమైన చికిత్సను అందించాలని సూచించారు. మంత్రి వాకిటి శ్రీహరి గారు 150 పడకల ఆసుపత్రి పనులు శరవేగంగా చేపడుతున్నారని, అతి త్వరలో 150 పడకల ఆసుపత్రి అందుబాటులోకి రానుందని, మరిన్ని నాణ్యమైన వైద్య సేవలు మక్తల్ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ అల్లూరి రవికుమార్, రామ్ నారాయణ, శాలంబిన్ ఉమార్, వల్లంపల్లి మధు, కడేచూర్ రాజేష్, అక్కల రాకేష్ కుమార్, నీలి ఉదయ్, అరవింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా ఇందిరామ్మ ఇండ్ల ప్రారంభోత్సవం

### ప్రారంభోత్సవంలో పాల్గొన్న ముధోల్ మాజీ శాసనసభ్యులు శ్రీజీ విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 07: తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎందరో మంది నిరుపేదలకు ఒక వరంగా మారిందని అన్నారు. మన నియోజకవర్గానికి 3500 పైన ఇండ్లు శాంక్షన్ అయినవని అందులో చాలా వరకు పనులు జరిగే డబ్బులు కూడా వస్తున్నవని అన్నారు. నియోజకవర్గానికి ఇంకా భారీ ఎత్తున ఇండ్లు మంజూరు చేయాలని మన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గృహ నిర్మాణ శాఖ మాత్యులు గౌరవ శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి మరియు మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి గౌరవనీయులు శ్రీ జూపల్లి కృష్ణారావు కి కోరుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పద్మ రాజన్న ఉపసర్పంచ్ కళ్యాణ్, మాజీ ఆత్మ చైర్మన్ అశోక్ రెడ్డి రామారావు మాజీ సర్పంచ్ చంద్రకాంత్ ఎ ఎం సిడైరెక్టర్ సాయి కిరణ్, సీనియర్ నాయకులు సిందే వెంకట్రావు, గజ్జరాం సయ్యద్ అబ్దుల్లా కార్యం భీమన్న,సూర్యవంశి దత్తురాం,రాథోడ్ రోహిదాస్, రాథోడ్ సుమిత్ర బాయి, సంజీవ్, నకుల్, పవర్ పరమేశ్వర్, రాథోడ్ మారుతి, రాథోడ్ ప్రకాష్,రాథోడ్ బాపురావు,జాదవ్ మారుతి, జాదవ్ ఇందల్, దేవదాస్, గోవింద్,విట్టల్,ప్రకాష్, సాయినాథ్ గణపతి మరియు తదితరులు ఉన్నారు.







## జాఫ్రాపూర్ x రోడ్ వద్ద గంజాయి నిర్మూలిద్దాం యువతను కాపాడుదాం కార్యక్రమం

### గంజాయి నిర్మూలన అందరి బాధ్యత అవగాహన కల్పించిన సీఐ గోవర్ధన్ రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 07: నిర్మల్ జిల్లా సోన్ మండలం జాఫ్రాపూర్ శ రోడ్ వద్ద గంజాయి గస్తీ కార్యక్రమం నిర్వహించడం ఎస్పీ డా, జానకీ షర్మిల ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగింది సోన్ మండల కేంద్రంలో స్థానిక ప్రజలు,వాహనదారుల తో కలిసి గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై సోన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) బి గోవర్ధన్ రెడ్డి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యువత భవిష్యత్తును దెబ్బతీసే గంజాయి వంటి మత్తు పదార్థాలను పూర్తిగా నిరోధించేందుకు ప్రజల సహకారం అత్యంత అవసరమని తెలిపారు. గంజాయి విక్రయం, వినియోగం గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోన్ పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ బి దేవన్న, హెడ్ కానిస్టేబుల్ ఏ సాయన్న, ఏం రవి, పాల్గన్నారు.

## నిర్మల్ స్వయం ఉపాధి కోర్సులను వినియోగించుకోవాలి



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 07: నిర్మల్ జిల్లాలో స్వయం ఉపాధి బిరుదు కోసం వృత్తి లైఫ్ శిక్షణ కార్యక్రమాలు నిరుద్యోగులు సద్వినిచేసుకోవాలని నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్ చక్రవర్తి అన్నారు. రాంనగర్ పి హెచ్ సి లో ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో పాల్గొన్నారు. వృత్తి రీత్యా కోర్సులో శిక్షణ పొందినవారికి సర్టిఫికెట్ అందజేశారు ఈ కోర్సులు నిరుద్యోగులకు ఉపాధి వ్యాపార రంగంలో నిల దక్కించుకునేందుకు కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్ చక్రవర్తి పి హెచ్ సీ సిబ్బంది పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**